క్లుప్తంగా

పాలాభిషేకం



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే, వీఆర్‌ఏలు

వైరా: వీఆర్‌ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వివిధ శాఖలలో సర్దుబాటు చేస్తామన డాన్ని హర్షిస్తూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాములు నాయక్ సమక్షంలో వీఆర్‌ఏలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కొణిజర్ల, వైరా మండలాల వీఆర్‌ఏలు జానీ, కృష్ణ, ఆర్టీసీ అధికారి మల్లయ్య, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, నాయకులు కృష్ణార్జున రావు, మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మధిర: మండలంలోని మహాదేవపురం, మధిరలోని పలు సెంటర్లలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ వైద్యుడు పృథ్వీ, పారామెడికల్ బృందం బుధవారం సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అలాగే కళ్లకలక నివారణ గురించి వివరించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకట నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మధిర-1 పల్లెదావఖాన వైద్యురాలు డాక్టర్ హేమలత, ఆరోగ్య పర్యవేక్షకురాలు సుబ్బలక్ష్మి, ఆరోగ్య హెచ్‌వో గోవింద్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు అరుణ, శృతి, ఏఎన్‌ఎంలు విజయ కుమారి, వై.లక్ష్మి, హెచ్‌ఏ శ్రీనివాస్, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌ను సందర్శించిన బీజేపీ నాయకులు

మధిర: మధిర రైల్వేస్టేషన్‌ను బుధవారం బీజేపీ నాయకులు సందర్శించారు. రాష్ట్రంలో పలు స్టేషన్లను అభివృద్ధి చేయనుండగా.. జాబితాలో మధిరకు కూడా స్థానం దక్కింది. ఈమేరకు పనులను 6వ తేదీన ప్రధాని నరేంద్రమోదీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్న సందర్భంగా ఏర్పాట్లపై నాయకులు అధికారులతో చర్చించారు. మధిర రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులకు రూ.25.4 కోట్లు కేటాయించారని తెలిపారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, నాయకులు చిలువేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, పాపట్ల రమేష్, కుంచం కృష్ణారావు, మర్సకట్ల స్వర్ణకర్, మాదిరాజ్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

పరిహారం చెల్లించాలి

వైరారూరల్: జాలముడి బ్యాక్ బాటర్ వలన విద్యుత్ మోటార్లు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. వైరాలోని దాచాపురం, గన్నవరం గ్రామాల రైతులకు చెందిన సుమారు 70 విద్యుత్ మోటార్లు కాలిపోయాయన్నారు. బుధవారం మండలంలోని గన్నవరం సమీపంలోని వైరా నది వద్ద కాలిపోయిన వ్యవసాయ మోటార్లను పరిశీలించారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, తిరుమలరావు, రోశయ్య, శ్రీనివాసరావు, కృష్ణ, రాయప్ప, మైనయ్య, నవీన్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లను రెగ్యులర్ చేయాలి

కల్లూరు: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను రెగ్యులర్ చేయాలంటూ బుధవారం కల్లూరులో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు వినతిపత్రం అందించారు. మేము పల్స్ పోలియో మందులు మొదలు కరోనా సమయంలో సర్వేలు చేయడం, పరిసరాల పరిశుభ్రత, ఆహార, ఆరోగ్య విషయాలలో ప్రజలను అప్రమత్తం చేయడం, ప్రస్తుతం బీఎల్‌ఓ డ్యూటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కృష్ణకుమారి, నాగమణి, జయలక్ష్మి, జ్యోతి, ప్రభావతి, వాణిశ్రీ, నిర్మల, స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

ముదిగొండ: పశుపోషకులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలను తప్పక వేయించాలని ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల పశువైద్యాధికారి అశోక్ అన్నారు. బుధవారం ముదిగొండలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గాలికుంటువ్యాధి నివారణ టీకాలు, నట్టల నివారణ మందులు వేసే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దామోదర్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎవరిదారి వారిదే..!



మెట్లు లేకపోవడంతో రైల్వేట్రాక్ దాటుతున్న పాదచారులు

ప్రమాదకరంగా ఆర్వోబీ కూడలి రహదారి

- రింగ్ నిర్మాణం విస్మరించారు
- ఆర్వోబీకి మెట్లు లేకపోవడంతో ట్రాక్‌పై నుంచే రాకపోకలు
- ఇష్టానుసారంగా వెళ్తున్న వాహనదారులు

బోనకల్: మండల కేంద్రంలోని ఆర్వోబీ బ్రిడ్జి దిగువున నాలుగు కూడళ్ల జంక్షన్‌లో రింగ్ నిర్మాణం చేయకపోవడంతో వాహనదారులు ఎవరిదారి వారిదే అన్నట్లుగా రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో పలు ప్రమాదాలు జరగడంతో పాటు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య వైరా - జగ్గయ్యపేట, ఖమ్మం-బోనకల్, బోనకల్-ఆళ్లపాడు ప్రధాన రహదారులన్నీ బోనకల్ గ్రామంలోకి వెళ్లే రహదారితో కూడిన నాలుగు కూడళ్ల రహదారులు. దీంతో వాహనదారులు ఇష్టానుసారంగా వెళ్తున్నారు. 2013లో రూ.31 కోట్ల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేశారు. ఇరువైపులా అప్రోచ్ రోడ్లు రూడా నిర్మించారు. కానీ నాలుగు రోడ్లు కలిసే జంక్షన్‌లో రింగ్‌ను విస్మరించారు. దీంతో ఆర్వోబీపై నుంచి ఏపీకి వెళ్లే భారీ వాహనాలు అతివేగంగా వెళ్తున్నాయి. ఆ కూడలి సెంటర్‌కు ఇరువైపులా గ్రామపంచాయతీ కార్యాలయం, ఎస్‌బీఐ బ్యాంక్, సినిమాహాల్ కూడా ఉండడంతో వాహనదారులు, పాదచారులు పలు పనుల నిమిత్తం రోడ్డు దాటాల్సి వస్తుంది. ఈ క్రమంలో అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కావున అధికారులు ఇప్పటికైనా స్పందించి రింగ్‌ను ఏర్పాటు చేసి ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బ్రిడ్జి నిర్మించారు.. మెట్లు మరిచారు

బ్రిడ్జి నిర్మించి 10 సంవత్సరాలు అయినప్పటికీ నేటి వరకు బ్రిడ్జికి ఇరువైపుల మెట్లు ఏర్పాటు చేయలేదు. దీంతో 2 కిలోమీటర్ల దూరం వెళ్లి తిరిగి సెంటర్‌కు చేరుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. పలువురు రేల్వేట్రాక్‌ను దాటి వెళ్తున్నారు. ఈ క్రమంలో ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యులు. అంతే కాకుండా బ్రిడ్జిపై ఏర్పాటు చేసిన రైయిలింగ్ కూడా దెబ్బతినడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. రాత్రి సమయాల్లో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడకుండా బ్రిడ్జిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

రింగ్ ఏర్పాటు చేయాలి..



నాలుగు కూడళ్ల సముదాయంలో రింగ్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గ్రామ పంచాయతీకి ప్రజలు పలు సమస్యలపై వస్తున్న క్రమంలో వాహనాల స్పీడ్‌ను చూసి భయ భ్రాంతులకు గురౌతున్నారు. అనేకసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. తక్షణమే రింగ్ ఏర్పాటు చేయాలి.

– భూక్యా సైదానాయక్, బోనకల్ సర్పంచ్

బ్రిడ్జికి మెట్లు నిర్మించాలి..



ఆర్వోబీ నిర్మించి ఏళ్లు గడుస్తున్నా మెట్లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేయాలని వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఆర్వోబీపై గుంతలు ఏర్పడ్డాయి. రైయిలింగ్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– తెల్లాకుల శ్రీనివాసరావు, బోనకల్





బోనకల్ ఆర్వోబీ వద్ద ఇష్టానుసారంగా వెళ్తున్న వాహనదారులు

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

చింతకాని: గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. బుధవారం మండలంలోని కొదుమూరు గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం గ్రామ పంచాయతీలకే నేరుగా నిధులను మంజూరు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, గ్రామసర్పంచ్ నక్కనబోయిన సుజాత, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

బోనకల్ తహసీల్దార్‌గా పున్నం చందర్..

బోనకల్: బోనకల్ మండలం తహసీల్దార్‌గా ఏ.పున్నంచందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీటీ శ్వేత, ఆర్‌ఐ లక్ష్మణ్, సత్యనారాయణలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చింతకాని తహసీల్దార్‌గా రమేష్..

చింతకాని: చింతకాని తహసీల్దార్‌గా ఎ.రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన మంగీలాల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతిపై వెళ్లారు. దీంతో తహసీల్దార్ రమేష్‌కు కార్యాలయం సిబ్బంది గిర్దావర్లు సత్యావతి, ఉషా, జూనియర్ అసిస్టెంట్ రామారావు అభినందనలు తెలిపారు.

సత్తుపల్లి తహసీల్దార్‌గా యోగేశ్వరరావు..

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి తహసీల్దార్‌గా కె.యోగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ శ్రీనివాసరావు మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లికి బదిలీ అయ్యారు. మహబూబాబాద్‌జిల్లా నుంచి యోగేశ్వరరావు బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులు స్వాగతం పలికారు.

నియామకం

కల్లూరురూరల్: కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ ఎస్టీ విభాగం జిల్లా కోఆర్డినేటర్‌గా గుగులోత్ కృష్ణ నియమితులైనారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కృష్ణను పలువురు అభినందించారు.

గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటన

కొణిజర్ల: మండలంలోని పెద్దగోపతి, అమ్మపాలెం గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ పనులను కేంద్ర బృందం సభ్యులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీల పరిధిలో నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మరుగుదొడ్ల నిర్మాణం, కిచెన్‌గార్డెన్, ఇంకుడు గుంతలను పరిశీలించారు. ప్రజల అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సంత అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దాం

కారేపల్లి: దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కారేపల్లిలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంతో పాటు, వారాంతపు సంతను అభివృద్ధి చేసేందుకు అందరూ సమష్టిగా కృషి చేద్దామని సంతగుడి చైర్మన్ అడ్డగోడ ఐలయ్య అన్నారు. బుధవారం కారేపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండోమెంట్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం జరిగే సంత ఆనాటి వైభవాన్ని కోల్పోతుందని, తిరిగి పూర్వవైభవం తెచ్చేందుకు గ్రామస్తుల సహకారంతో పాటు, కమిటీ సభ్యులు, ఎండోమెంట్ అధికారుల సహకారం కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పూజారి శ్రీనివాసాచార్యులు, సిబ్బంది మోహన్‌కృష్ణ, నారాయణ, రంగయ్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు దూరంగా ఉండాలి

ఎర్రుపాలెం: పిల్లలు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని మధిర కోర్టు అదనపు న్యాయమూర్తి టి.కార్తీక్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలకేంద్రంలోని సర్దార్ జమలాపురపు కేశవరావు మెమోరియల్ జూనియర్ కళాశాలలో మధిర కోర్టు లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో పోక్సో యాక్ట్‌పై ఇంటర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు లైంగిక వేధింపులకు గురైనట్లయితే, బాధితులకు పోక్సో యాక్ట్ ద్వారా వారికి రక్షణ కల్పించబడుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై సురేష్, న్యాయవాది శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపల్ నాగిరెడ్డి సౌజన్య, లీగల్ సెల్ అథారిటీ అధికారి సూర్యనారాయణ, హ్యూమన్ రైట్స్ కమిషన్ ఫౌండేషన్ సభ్యులు వెంకట్, యశోద, హారిణి, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

డిజిటల్ టాప్ నంబర్లు తీసుకోవాలి

పెనుబల్లి : ఆటోవాలాలు క్యూఆర్‌కోడ్‌తో ఉన్న డిజిటల్ ఆటో టాప్ నంబర్లను తీసుకోవాలని ఎస్సై జి.సూరజ్ అన్నారు. వీయంబంజర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు బుధవారం క్యూఆర్‌కోడ్‌తో డిజిటల్ ఆటో టాప్ నంబర్లను అందజేశారు. ఆటోవాలాలు అందరూ వారం రోజుల్లోగా తీసుకోవాలని లేకపోతే ఆటోలను సీజ్‌చేయడం జరుగుతుందన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మధిర: మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు అన్నారు. వీరి సమస్యలపై ఈ నెల 9,10,11 తేదీల్లో వంట బంద్ చేసి సమ్మె నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు బుధవారం ఎంఈఓ కార్యాలయంలో సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు ఇవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పడకంట మురళి, వీరాచారి, కృష్ణకుమారి, చిన్ని, రమాదేవి, ధనలక్ష్మి, సీతారామ, కనకలక్ష్మి, పర్జన్ బేగం, మస్తాన్‌బీ, మధ్యాహ్న భోజనం కార్మికులు పాల్గొన్నారు.

యువసేవా సమితికి ఉత్తమ సేవా పురస్కారం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి యువసేవా సమితికి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. హైద్రాబాద్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో సినీనటుడు చౌదరి, సింగర్ ఇంద్ర చేతుల మీదుగా యువసేవా సమితి వ్యవస్థాపకుడు జొన్నలగడ్డ రాజు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

పెయింటింగ్ కార్మికులకు దళితబంధు ఇవ్వాలి

సత్తుపల్లిరూరల్: పెయింటింగ్ కార్మికులకు దళిత బంధు పథకం అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ కోరారు. సత్తుపల్లిలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి దేశాన్ని విచ్ఛిన్నం చేయటానికి ప్రయత్నిస్తుందన్నారు. మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వసంతరావు, రమేష్, రాఘవ, శ్రీను, బసవయ్య, అజయ్, అశోక్, నాగేంద్రబాబు, మురళీ, పుల్లయ్య, బాబు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

పెనుబల్లి: మండలంలోని పలు గ్రామాల్లోని పాఠశాలలక చెందిన విద్యార్థులకు సప్తపది లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలను వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పోట్రు వెంకటేశ్వరరావు, క్లబ్ బాధ్యులు అబ్దుల్ సలాం, సుంకర సత్యనారాయణ, జయరాం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే వెంకటవీరయ్య

తల్లాడ: బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. బుధవారం తల్లాడలోని పినపాక గ్రామంలో ఇతర పార్టీలకు చెందిన 60 కుటుంబాలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వీరమోహన్‌రెడ్డి, వెంకటరావు, వెంకట్‌లాల్, అజయ్‌కుమార్, కోటారెడ్డి, మురళి, చలపతిరావు, దాసురావు, స్వరాజ్యం, ఆశీర్వాదం, నరసింహా, కృష్ణ, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, జీవీఆర్ పాల్గొన్నారు.

బాధితుడికి చేయూత..

కల్లూరు: కల్లూరు పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన మాతిపోగు రవికి రెండు కిడ్నీలు పాడైపోయాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం బాధితుడి గృహాన్ని సందర్శించి రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు. ఎవరైన రవికి కిడ్నీ సాయం చేస్తే.. శస్త్ర చికిత్సకు అయ్యే ఖర్చు ప్రభుత్వ సాయంతో చేపిస్తానన్నారు. అదే విధంగా కాళ్లకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న మంద పెద్ద కృష్ణకు రూ.5 వేలు సాయం అందించారు. ఆయన వెంట రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, వెంకటేశ్వర్లు, స్వరూప, నరసింహారావు, పుల్లారావు, పెంటయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్

వైరా: రానున్న ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆమె రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమై మాట్లాడారు. ఓటర్లకు ఇబ్బంది తలెత్తకుండా కేంద్రాల రేషనలైజేషన్ చేపడుతున్నట్లు తెలిపారు. వైరా నియోజకవర్గంలో 252 కేంద్రాలు ఉండగా, వీటిలో ఏడింటిని మార్చాలనే ప్రతిపాదనలు ఉన్నాయని చెప్పారు. ఈసమావేశంలో నాయబ్ తహసీల్దార్ రాము, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఫైనాన్స్ కార్యాలయం ఎదుట ఆందోళన

మధిర: పట్టణంలోని మహీంద్ర ఫైనాన్స్ కార్యాలయం ఎదుట సోమవారం పలువురు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మంపాడుకు చెందిన మహిళా రైతు వజ్రమ్మ మాట్లాడుతూ.. వాయిదాల చెల్లింపు క్రమంలో ఫైనాన్స్ ఉద్యోగుల వేధింపులతో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులతో ఒకటి, రెండు కిస్తీల చెల్లింపుల్లో జాప్యం జరిగితే ఇంటికి వచ్చి బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మద్దాల ప్రభాకర్, పడకంటి మురళి, వడ్రణపు మధు, బడిత్య లాలునాయుడు, శ్రీరాములు, అంకె శివయ్య, అంగడాల అమరయ్య, తొలికొండ రాంకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

11న శ్రీకోటమైసమ్మతల్లి జాతర వేలం

కారేపల్లి: ఈ నెల 11న శ్రీ కోటమైసమ్మ జాతల వేలం పాట నిర్వహించనున్నట్లు ఈఓ వేణుగోపాలాచార్యులు, పర్సాన్ట్రస్టు చైర్మన్ పర్సా పట్టాభిరామారావులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువుతీరిన శ్రీకోటమైసమ్మతల్లి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించే జాతర కొరకు నిర్వహించే వేలంలో వ్యాపారులు పాల్గొని ప్రథమ ధరావత్ కింత సొమ్ము జమ చేసి పేరు నమోదు చేసుకోవాలన్నారు. అక్టోబర్ 20 నుంచి 11 రోజుల పాటు ఈ జాతర జరుతుందన్నారు. కొబ్బరికాయలు, పూజా సామగ్రి అమ్ముకోనుటకు రూ.లక్ష ప్రథమ ధరావత్ కింద సొమ్ము జమ చేయాలని, వీటితో పాటుగా లడ్డు, పులిహోర అమ్ముకొనుటకు రూ.50వేలు, పుట్నాలు, పేలాలు అమ్ముకొనుటకు, కొబ్బరి చిప్పలు పోగుచేసుకొనుటకు, మిఠాయి అమ్ముకొనుటకు రూ.30వేలు చొప్పున, ఐస్‌క్రీం అమ్ముకొనుటకు రూ.25వేలు వ్యాపారులు ప్రథమ ధరావత్ కింద సొమ్ము జమచేయాలన్నారు.

శ్వేతపత్రం విడుదల చేయాలి

సత్తుపల్లి: ఆర్టీసీ విలీనంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపీ ఖమ్మంపార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులకు న్యాయంగా రావాలిస్సిన రెండు పీఆర్సీలు, సీసీఎస్, పీఎఫ్, ఎస్‌బీటీ, ఎస్‌ఆర్‌బీటీ మొత్తంగా కలిపి రూ.3,285 కోట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, జొన్నలగడ్డ నరేష్, ప్రసాద్, పాలకొల్లు శ్రీనివాసరావు, నాగస్వామి పాల్గొన్నారు.

ఎన్‌సీసీ కేడెట్లు ఎంపిక

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లోని ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ కేడెట్ల ఎంపిక బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎల్‌టీసీ నవీన్ యాదవ్, అసోసియేట్ ఎన్‌సీసీ అధికారి ఎండీ షాకీర్ హుస్సేన్ సమక్షంలో విద్యార్థులకు రన్నింగ్, హైజంప్, ఎత్తు, బరువు, పరిశీలించారు. ధృడంగా ఉన్న 50 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు.

కొడవటిమెట్ట అసైన్డ్ లబ్ధిదారులకు పట్టాలు

తల్లాడ: మండలంలోని కొడవటిమెట్ట గ్రామంలో అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న లబ్ధిదారులకు ప్రభుత్వం పట్టాలివ్వాలని నిర్ణయించినట్లు తల్లాడ తహసీల్దార్ గంటా శ్రీలత బుధవారం తెలిపారు. సర్వే నం -114, 131, 132, 133, 126, 251 లోని 17 మంది రైతులకు సంబంధించిన భూమి గత కొన్ని దశాబ్దాలుగా సాగులో లేనందున, అట్టి భూమిని కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్న వారికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిదని తెలిపారు. ఇట్టి విషయంలో ఏమైనా అభ్యంతరం ఉంటే ఏడు రోజుల్లోగా తల్లాడ తహసీల్‌లో లిఖిత పూర్వకంగా తెలపాలన్నారు. అభ్యంతరాలు లేనియెడల సాగుదారులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందిచనున్నట్లు తెలిపారు.

క్వారీల్లో మొక్కలు నాటిన మైనింగ్ అధికారులు

ఎర్రుపాలెం: హరితహారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంకటాపురం, అయ్యవారిగూడెం క్వారీల్లో బుధవారం మైనింగ్ ఏడీ సంజయ్ కుమార్, ఏజీ గంగాధర్‌లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హరితహారం ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం



వేంసూరు: వృద్ధులతో మాట్లాడుతున్న సుధాకర్

వేంసూరు/తల్లాడ: పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ నాయకుడు కొండూరి సుధాకర్ అన్నారు. వేంసూరులోని లింగన్నపాలెం, తల్లాడలోని రంగబంజర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో గురించి వివరించారు. కాంగ్రెస్ నాయకులు లచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, రవి, వెంకటనారాయణ, నరసింహారావు, దాసు, వసంత పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఏన్కూరు: మండలంలోని స్థానిక తెలంగాణ గురుకుల కళాశాలలో 12 సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 12 సీట్లు ఖాళీగా ఉన్నాయని, జనరల్ -3, బీసీ-9లో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఈ నెల 5న స్థానిక జూనియర్ కళాశాలలో ఉదయం 10:30 గంటలకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పదో తరగతిలో 7గ్రేడ్ ఆపైన వచ్చిన అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు.

ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోవాలి



ఫిజియోథెరపీ వైద్య సేవలను అందిస్తున్న వైద్యురాలు వసంత

చింతకాని: దివ్యాంగ పిల్లల కోసం నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఫిజియోథెరపీ వైద్యురాలు వల్లూరి వసంత తెలిపారు. మండలంలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో 18 సంవత్సరాల వయస్సు కల్గిన ప్రత్యేక అవసరాలు కల్గిన దివ్యాంగ పిల్లలకు బుధవారం ఫిజియోథెరపీ సేవలను అందించారు. కార్యక్రమంలో ఐఈఆర్పీలు కేఎస్ కృష్ణారావు, భూక్యా దస్లీ, భవిత కేంద్రం సంరక్షురాలు లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం..



సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఎన్టీఆర్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



కొణిజర్ల: గర్భిణులకు సీమంతం చేస్తున్న దృశ్యం



ఎర్రుపాలెం: బనిగండ్లపాడులో..

కొణిజర్ల/ ఏన్కూరు/ ఎర్రుపాలెం/ బోనకల్/ సత్తుపల్లిటౌన్/ వైరారూరల్: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ ఏసీడీపీఓ తాళ్లూరి ఉషారాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వెంకటమ్మ, సుజాత, సరిత, రమాదేవి, షేక్ బీజాన్‌బీలు తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కొణిజర్ల-1 అంగన్వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అదే విధంగా ఏన్కూరులో, ఎర్రుపాలెంలోని బనిగండ్లపాడు, బోనకల్‌లోని ముష్టికుంట్ల, రవినూతల, చిరునోముల, చొప్పకట్లపాలెం గ్రామాలతో పాటుగా సత్తుపల్లిలోని ఎన్టీఆర్‌నగర్, వైరాలోని గొల్లపూడి అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, అనంతరం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిపాలు బిడ్డలకు అమృతంతో సమానమని, బిడ్డపుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని తెలిపారు. ముర్రుపాలలో అనేక అనుబంధ పోషక ఔషద గుణాలు ఉన్నాయన్నారు. గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారం జాగ్రత్తలు, మందుల గురించి వివరించారు. ఈ కార్యక్రమాలల్లో సీహెచ్‌ఓ మధుసూధన్‌రావు, సూపర్‌వైజర్ గీతాబాయి, సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, సీహెచ్‌ఓ కాంతమ్మ, పీహెచ్‌ఎన్ రాణి, ఏఎన్‌ఎంలు వరమ్మ, మరియమ్మ, శోభ, శివరాని, అంగన్‌వాడీ టీచర్లు శారద, రాంబాయి, ఉమారాణి, కృష్ణవేణి, నాగమణి, అమరనేని సుశీల, ముదిగొండ అరుణ, ఉష, లక్ష్మి, ఆగర్త, నాగలక్ష్మి, రాజ్యలక్ష్మి, రామేశ్వరి, భాగ్యలక్ష్మి, ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పద్మ, అనిత, శైలజ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.